# భాగ్యనగరంలో వినాయకచవితి సందడి..
# మట్టి విగ్రహాలకే పూజలు చేయండి..



హైదరాబాద్ పెన్ పవర్:వినాయకచవితి సమీపిస్తుండటంతో నగ రంలో వినాయక ప్రతిమలు విభిన్న రూపాల్లో అందంగా రూ పుదిద్దుకుంటు న్నాయి. కొన్ని చోట్ల విగ్రహాల విక్రయాలూ జోరందుకున్నాయి. మట్టి విగ్రహాలు విని యోగించి సహక రించాలని ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ప్రజ లకు విజ్ఞప్తి చేశారు. గణేష్ ఉత్సవాలకు సంభందించి వివిధ శాఖలతో

-మిగతా 3లో

పెన్ పవర్
తెలంగాణ రౌండప్
శనివారం 31 ఆగస్టు 2024 పేజీలు 8

బాలానగర్ డీసీపీ కార్యాలయంలో పత్రికా సమావేశం..




# ఒక్క తుపాకీ... 15 మంది నిందితులు

## గాజులరామారం కాల్పుల ఘటనపై నిందితుల అరెస్ట్..
## ఒక దేశీయ తుపాకీ, 87 రౌండ్ల బుల్లెట్లు, 3 కార్లు, ఒక బైక్ స్వాధీనం..
## కాల్పులకు దారితీసిన పెట్రోల్ దొంగతనం..

- కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గన్ కల్చర్..
- ల్యాండ్ గ్రాబర్స్‌కు ప్రభుత్వ భూములు పట్టం కడుతున్నారని సర్వత్రా ఆరోపణలు..
- లాండ్ సెటిల్మెంట్‌ల కోసం తుపాకీ కొన్న పాత నేరగాడు నరేష్..
- బీఆర్ఎస్ నేతగా చలామణి అవుతున్న నరేష్..
- నరేష్‌పై రౌడీ షీట్ తెరుస్తామన్న పోలీసులు..
- పిడి యాక్ట్ పెడ్తామన్న డిసిపి కోటిరెడ్డి.. తదుపరి విచారణ కూడా ఉంటుందన్నారు..
- నిందితుల మధ్య వారి సంబంధం తదితర వివరాలపై స్పష్టత కొరవడుతుంది..

కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని చివరికి గన్ కల్చర్‌గా మారుస్తున్నారా..? ప్రభుత్వ భూముల కబ్జాలతో కోట్లకు పడగలెత్తిన ల్యాండ్ గ్రాబర్స్ ఇప్పుడు తుపాకులతో కాల్పులకు దిగారంటే.. పోలీస్ నిఘా వ్యవస్థ కుంటు పడిందా..? అదృష్ట వశాత్తు ప్రాణనష్టం సంభవించ లేదు కాబట్టి పర్వాలేదు.. కాల్పులకు కారణం ఏదైనా..! దుండిగల్ మల్లంపేట్‌లో ల్యాండ్ గ్రాబర్స్ గన్ కల్చర్ ప్రారంభించినట్లు, ఈ కాల్పుల ఉదంతంతో స్పష్టమవుతుంది.. మరోవైపు 15 మంది నిందితుల నడుమ ఉన్న సంబంధం, అర్ధరాత్రి జరిగిన ఈకాల్పుల ఘటనలో ఉన్న, మహిళ ప్రధాన నిందితుడు నరేష్‌కు ఫోన్ చేయడం, వారి మధ్యన ఉన్న సంబంధం తదితర వివారలపై స్పష్టత కొరవడింది.. నిందితులు ఇతర రాష్ట్రం నుండి గన్‌తో పాటు బుల్లెట్‌లు ఖరీదు చేసి,తీసుకొచ్చి నెల రోజులుగా మల్లంపేట్ పరిసర ప్రాంతాలలో తిరుగుతుండటం వెనుక ఎవరైనా ఉన్నారా..? అనేది అసంపూర్తి సమాచారంగా స్పష్టమవుతుంది..?

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఆగష్టు 30:



నిందితుల వద్ద స్వాధీన పరచుకున్న దేశీయ తుపాకీ..





నిందితుల వద్ద స్వాధీన పరచుకున్న తుపాకీ, బుల్లెట్‌లు, ఆయుధంతో డీసీపీ కోటిరెడ్డి..




-2లో

# హైదరాబాద్ సిటీ బయట మరో జూపార్క్



- ఎకో, టెంపుల్ టూరిజం అభివృద్ధిపైనా దృష్టి
- హెలీ టూరిజంపైనా ప్లాన్స్ రెడీ చేయాలి
- అవసరమైన చోట పీపీపీ విధానం అమలు
- స్పీడ్ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్: రాష్ట్ర రాజధాని బయట మరో జూపార్క్ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇవాళ ఆయన స్పీడ్ ప్రాజెక్టులో భాగంగా అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో పర్యాటకరంగ అభివృద్ధికి కొత్త పాలసీని రూపొందించాలని సూచించారు. అవసరమైన చోట

-4లో

# హైడ్రా మరింత బలోపేతానికి ప్రభుత్వం ఫోకస్..



హైడ్రా..ఈ పేరు వింటేనే అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరుగులు పెడుతున్నా యి. జీహెచ్ ఎంసీ పరిధిలోని చెరువులు, నాలాపై అక్రమ నిర్మాణాలను కూల్చేవేస్తున్న హైడ్రా ఉక్కుపాదం మోపుతోంది. FTL, బఫర్ జోన్ లోని నాలాలు, కుంటలను ఆక్రమించి నిర్మించిన అక్రమ కట్టడాలను ఎక్కడికక్కడ నేల మట్టం చేస్తోంది. ఇందులో భాగంగా ప్రముఖుల అక్రమ బిల్డింగులను కూడా కూల్చిసింది. హైడ్రా చర్యలపై ప్రజలను మంచి స్పందన వస్తుండటంతో హైడ్రాను మరింత బలోపేతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

-4లో

# ఒక్క తుపాకీ.. 15 మంది నిందితులు..






పోలీసులు స్వాధీన చేసుకున్న మూడు వాహనాలు..




## పోలీసుల విచారణలో కీలక సమాచారం..

పోలీసుల విచారణలో ప్రధాన నిందితుడు నరేష్ కీలక సమాచారం బట్టబయలు చేసినట్లు తెలుస్తోంది.. ల్యాండ్ సెటిల్మెంట్‌ల కోసం, నెల క్రితం నరేష్ తన స్నేహితులైన సమీర్, బుగ్గప్ప, కిరణ్, జగ్గులతో బీహార్‌కు కలిసి వెళ్లారని.. గతంలో మల్లంపేట్‌లో పరిచయమైన అమిత్ సహాయంతో దేశీయ తుపాకీతో పాటుగా 100 బుల్లెట్లను రూ. 80 వేలకు కొనుగోలు చేశారు.. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న నరేష్ తన వ్యాపారంలో ఎవరైనా అడ్డువస్తే తన వద్ద ఉన్న తుపాకీతో బెదిరించేందు కొనుగోలు చేసినట్టు పోలీసులు విచారణలో తేలింది.. కాల్పులు చేసిన పిస్టల్ బుల్లెట్లను శ్రీకాంత్ అనే వ్యక్తి వద్ద దాచడంతో పోలీసులు శ్రీకాంత్‌ను కూడా అదుపులోకి తీసుకొని పిస్టల్‌తో పాటుగా 37 బుల్లెట్లను పోలీసులు స్వాధీన పరచుకున్నట్లు తెలిపారు.. కూకట్‌పల్లి ప్రాంతంలో స్కోడా కార్‌లో తిరుగుతున్న నిందితుడు నరేష్, సమీర్‌లను అదుపులోకి తీసుకొని, వారి వద్ద ఉన్న 50 బుల్లెట్లను, ఒక కార్, స్వాధీనం చేసుకున్నారు.

## బార్ అండ్ రెస్టారెంట్ ఫిర్యాదుతో.. వెలుగులోకి తుపాకీ ఘటన..

అప్పటివరకు కేవలం సాధారణ ఘర్షణగానే భావించిన పోలీసులు పిస్టల్‌తో కాల్పులు అని తెలిసిన వెంటనే ఉలిక్కిపడ్డారు..ఉదయం 6 గంటల ప్రాంతంలో ఎల్ ఎన్ బార్ అండ్ రెస్టారెంట్ క్యాషియర్ అఖిలేష్ పోలీస్ స్టేషన్‌కు వచ్చి పిస్టల్‌తో కాల్పులు జరిపారని ఫిర్యాదు చేశాడు. దీంతో కాల్పులను ఘటన వెలుగులోకి వచ్చింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని పూర్ణిమ, గౌతమ్, అజయ్ చంద్ర, సోహెల్, సాంసంగ్, నరేందర్, ఉజ్వల్ లను అదుపులోకి తీసుకొని జరిగిన ఘటనపై విచారణ చేపట్టినట్లు తెలిపారు..

- మొదటి పేజి తరువాయి

జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని గాజులరామారం ఎల్ ఎన్ బార్ అండ్ రెస్టారెంట్ వద్ద 27 అర్ధరాత్రి జరిగిన కాల్పుల ఘటన నిందితులను అరెస్ట్ చేసినట్టు బాలానగర్ డీసీపీ కోటిరెడ్డి పత్రికా సమావేశంలో వివరాలు వెల్లడించారు.. ల్యాండ్ సెటిల్మెంట్‌ల వద్ద బెదిరింపుల కోసం, గన్ కొనుగోలు చేసినట్లు పత్రికా సమావేశంలో పోలీసులు వెల్లడించారు.. బాలానగర్ డీసీపీ కోటిరెడ్డి పత్రికా సమావేశంలో తెలిపిన వివరాల ప్రకారం.. మల్లంపేట్‌కు చెందిన పూర్ణిమ (35), అజయ్ చంద్ర (21), గౌతం (24) లు ఈనెల 28వ తారీకు రాత్రి ఒంటిగంట సమయంలో మల్లంపేట నుంచి గాజులరామారం మీదుగా అవెంజర్ ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా..! ఎల్ ఎన్ బార్ రెస్టారెంట్ సమీపంలోకి రాగానే ద్విచక్ర వాహనంలో పెట్రోల్ అయిపోయి ఆగిపోయింది.. దీంతో గౌతం బార్ అండ్ రెస్టారెంట్ వద్ద పార్క్ చేసిన ద్విచక్ర వాహనం నుంచి పెట్రోల్ చోరీ చేయటానికి ప్రయత్నించాడు. చోరీ యత్నాన్ని గమనించిన బార్ క్యాషియర్ అఖిలేష్ గౌతమ్‌ను ప్రశ్నించాడని, ఈ సందర్భంలో గౌతం దుర్భాషలాడుతూ అఖిలేష్‌పై తిరగబడ్డాడు. బయట గొడవ జరుగుతుండడంతో బార్‌లో పనిచేసే వ్యక్తులు బయటకు రావడంతో పరిస్థితి తీవ్రంగా మారబోతుందని భావించిన, పూర్ణిమ మల్లంపేటకు చెందిన నరేష్‌కు ఫోన్ చేసిందని..! శివ అనే వ్యక్తితో కలిసి తార్ వాహనంలో రెస్టారెంట్ వద్దకు చేరుకున్నట్లు పోలీసులు తెలిపారు.. నరేష్ ఫ్రెండ్స్ సోహెల్, సైమన్స్ , నరేందర్, ఉజ్వల్ మరో బెలైనో వాహనంలో అక్కడకు చేరుకున్నారు.. వీరి రాకతో గొడవ పెద్దది కావడంతో నరేష్ తనతో వచ్చిన శివను గన్‌తో ఫైర్ చేయమని చెప్పడంతో శివ ఒకసారి గాల్లోకి మరొకసారి అక్కడ గొడవ పడుతున్న బార్ అండ్ రెస్టారెంట్ వారిపై కాల్పులు జరిపాడని డీసీపీ కోటిరెడ్డి తెలిపారు.. దీంతో బార్‌కు సంబంధించిన అఖిలేష్, నిశాంత్, ఇతర వర్కర్స్ పారిపోతుండగా నరేష్ తన తార్ వాహనంతో నిశాంత్ మీదకు దూసుకెళ్లాడు. దీంతో నిశాంత్‌కు గాయాలు అయ్యాయి.

అనంతరం నరేష్ జీడిమెట్ల పోలీసులకు బార్ అండ్ రెస్టారెంట్ వాళ్లే గౌతమ్‌నీ కొట్టి బెదిరించారని అజయ్ చంద్రతో ఫిర్యాదు ఇప్పించి వెళ్లిపోయారని ప్రెస్‌మీట్‌లో డీసీపీ కోటిరెడ్డి వెల్లడించారు..

# భాగ్యనగరంలో వినాయకచవితి సందడి.. మట్టి విగ్రహాలకే పూజలు చేయండి..

- మొదటి పేజి తరువాయి

సమావేశం నిర్వహించారు. పోలీస్, ఫైర్, హెల్త్, జీహెచ్ఎంసీకి సంబందించిన సిబ్బంది పాల్గొన్నారు. భాగ్యనగరంలో ప్రతి సంవత్సరం గణేష్ ఉత్సవాలను ఎంతో వైభవంగా.. భక్తి శ్రద్దలతో జరుపుకుంటారు. వివిధ ఉత్సవ కమిటీకి సంబంధించిన నిర్వాహకులు ఈ సమావేశం లో పాల్గొన్నారని తెలిపారు. వారు గతంలో ఎదుర్కొన్న చిన్న చిన్న ఇబ్బందులను మా దృష్టికి తెచ్చారన్నారు. వాటిని పునరావృతం కాకుండా చూడాలని అధికారులను అదేశించామన్నారు. ముఖ్యంగా ట్రాఫిక్, కరెంట్ ఇబ్బందులు రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అందరినీ కలుపుకొని ఈ ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలని నిర్ణయించామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. అందరు కూడా సహకరించి ముందుకు వెళతామని వారు తెలియజేశారన్నారు. పొల్యూషన్ నీ దృష్టిలో పెట్టుకుని మట్టి విగ్రహాలు పెట్టేలా ప్రోత్సహించాలని నిర్ణయించామన్నారు. అందరికీ మట్టి విగ్రహాలు అందుబాటులో ఉండేలా చూడాలని అదేశించారు. మట్టి విగ్రహాల ఉపయోగంపై పెద్ద ఎత్తున క్యాంపెయిన్ చేస్తామన్నారు. మట్టి విగ్రహాలు వినియోగించి సహకరించాలని ప్రజలని విజ్ఞప్తి చేశారు.

# ప్రజలందరూ సంతోషంగా వినాయక చవితిని జరుపుకోవాలి


ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**మేడ్చల్ జిల్లా బ్యూరో పెన్ పవర్ ఆగస్టు 30**
కాప్రా మున్సిపల్ కార్యాలయంలో కాప్రా డీసీ జగన్ అధ్యక్షతన నిర్వహించిన వినాయక చవితి. నిమర్జన ఏర్పాట్ల మీద అన్ని శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి వేడుకలు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరు సంతోషంగా జరుగుకోవాలని అన్ని శాఖల అధికారులు అన్ని ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి అని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు.
ఈ కార్యక్రమంలో కుషాయిగూడ ఏసిపి మహేష్ మున్సిపల్ ఈఈ హరిలాల్ , కుషాయిగూడ పోలీస్ స్టేషన్ సిఐ అంజయ్య, డీజీఎం సతీష్ , కార్పొరేటర్లు దేవేందర్ రెడ్డి , ప్రభుదాస్, అన్ని విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాలనీలో నెలకొన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తాం.. కార్పొరేటర్ శ్రీదేవి






**మేడ్చల్ జిల్లా హీరో పెన్ పవర్ ఆగస్టు 30:** చర్లపల్లి డివిజన్ లోని వెంకట్ రెడ్డి నగర్ కాలనీ నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ శాలువాతో సన్మానించారు. కార్యవర్గ సభ్యులు కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ తో కాలనీలోని నెలకొన్న సమస్యలను కార్పొరేట్ దృష్టికి తీసుకెళ్లారు, సి సి రోడ్డు డామేజ్ ,యు జి డి పైప్ లైన్ చిన్నదిగా ఉండడం వలన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పైప్ లైన్ మరింత పెంచి పెద్దదిగా వేయించాలని కోరారు
కార్పొరేటర్ సానుకూలంగా స్పందిస్తూ కాలనీ సమస్యలను అధికారులతో మాట్లాడి త్వరలోనే పూర్తి చేయిస్తానని తెలియజేశారు
ఈ కార్యక్రమంలో లో వెంకట్ రెడ్డి నగర్ నూతన కార్యవర్గ సభ్యులు ప్రెసిడెంట్ నరసింహా గౌడ్, వైస్ ప్రెసిడెంట్స్ ముత్యాలు, మురళీధర్ గౌడ్,సాయికుమార్, జనరల్ సెక్రెటరీ శివారెడ్డి, కోశాధికారి శ్రీకాంత్, మరియు అయ్యప్ప కాలనీ ప్రెసిడెంట్ పెంటేష్,సతీష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రతి శుక్రవారం “డ్రై డే” పాటిద్దాం... చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి





**మేడ్చల్ జిల్లా బ్యూరో పెన్ పవర్ ఆగస్టు 30** నాగారం పురపాలక సంఘ పరిధిలోని 6 వ వార్డు శిల్ప నగర్ “డ్రై డే” ఫ్రైడే లో భాగంగా నిల్వ ఉన్న నీటిలో ఆయిల్ బాల్స్ , టేమోపాస్ స్ప్రే , బ్లీచింగ్ పౌడర్ చల్లారు, ఈ కార్యక్రమంలో చైర్మన్ చంద్రారెడ్డి మాట్లాడుతూ మలేరియా, డెంగ్యూ వ్యాధులను నివారణకు దోమలు వృద్ధి చెందే ప్రదేశాలు మంచి నీటి నిల్వ ఉండే వస్తువులు అనగా ఎయిర్ కూలర్లు, డ్రమ్ములు నీటి తొట్లు టైర్లు మొదలగు వాటిని ప్రతి శుక్రవారం ఒక సారి ఖాళీ చేసి వాటిని పొడిగా ఉంచాలని పాత టైర్లు, డబ్బాలు, పాత్రలు, ఇంటి పరిసరాలలోకి వచ్చే మున్సిపల్ చెత్తబండికి అందించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి ఇంటి పరిసరాలలో నీరు నిలువ కుండా చూడాలి. మీ ఇంట్లో గల సెప్టిక్ ట్యాంక్ పైపులకు జాలి పెట్టాలి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ జి. రాజేంద్రకుమార్,6 వ వార్డు కౌన్సిలర్ కౌకుట్ల అనంతరెడ్డి, మున్సిపల్ సిబ్బంది కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

## బాలకృష్ణ హీరోగా 50 ఏళ్ళ సినీ ప్రస్థానం పురస్కరించుకుని సంబరాలు



**మేడ్చల్ జిల్లా బ్యూరో పెన్ పవర్ ఆగస్టు30** నందమూరి తారక రామారావు తనయుడు నందమూరి బాలకృష్ణ హీరోగా 50 ఏళ్ళ సినీ ప్రస్థానం పురస్కరించుకుని ఉప్పల్ నియోజక వర్గంలో మౌలాలి హౌజింగ్ బోర్డ్ ఎన్ టి రామారావు విగ్రహం వద్ద కేక్ కట్ చేసి బాలయ్య బాబు కి హృదయ పూర్వక హార్దిక అభినందనలు తెలియజేశారు, బాలయ్య బాబు తొలి తెలుగు చిత్రం తాతమ్మ కల చిత్రం తండ్రి ఎన్ టి రామారావు తొ నటించి హీరోగా తొలి తెలుగు చిత్రం సాహసమే జీవితం (1984) తన 25 వ చిత్రం నిప్పు లాంటి మనిషి (1986) 50. వ చిత్రం నారీ నారీ నడుమ మురారి (1990)75 వ చిత్రం కృష్ణ బాబు (1999) 100వ చిత్రం గౌతమి పుత్ర శాతకర్ణి ( 2017) ఇలాంటి ఎన్నో అజరామర చిత్రాలు అపురూప పాత్రలతో వెండితెర మీద తనదైన ముద్రను వేశారు, ఇవన్నీ గుర్తు చేసుకుని బాలయ్య బాబు కి అభినందనలు తెలియజేశారు ,ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మల్కాజిగిరి మేడ్చల్ జిల్లా పార్లమెంట్ మాజీ అధ్యక్షులు కంది కంటి అశోక్ కుమార్ గౌడ్ విచ్చేసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు, ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు గడ్డ మీద రాములు యాదవ్, నీరు కొండ సతీష్ బాబు, వీరభద్రరావు, యాదగిరి, అమర్ కుమార్ తిక్క ప్రకాష్, శివనంద్, మౌలాలి, అవినాష్ గౌడ్, గోబెర్ రమేష్, కృష్ణమూర్తి, మణికంఠ, తదితరులు పాల్గొన్నారు

# ముగిసిన సి.ఎన్.సి ఎక్స్‌పో 2024..








## మూడు రోజులపాటు జరిగిన ఎగ్జిబిషన్..

**హైదరాబాదు, పెన్ పవర్, ఆగష్టు 30:** ఈనెల 28 29 30 తేదీలలో హైదరాబాద్ హైటెక్స్ లో జరిగిన 12వ సి.ఎన్.సి ఎక్స్పో 2024 ఎగ్జిబిషన్. శుక్రవారంతో ముగిసింది. మూడు రోజులపాటు జరిగిన ఈ ఎగ్జిబిషన్లో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఎగ్జిబీటర్లు పాల్గొన్నారు, కాగా తెలుగు రాష్ట్రాల నుండే కాక ఇరుగుపొరుగు రాష్ట్రాల నుంచి కూడా ఎంతోమంది కేబుల్, ఇంటర్నెట్ ఆపరేటర్లు ఈ ఎగ్జిబిషన్ సందర్శించారు. ఈ ఎక్స్పోలో 200 పైగా స్టాల్స్, 300 పైగా బ్రాండ్స్ తో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలియపరిచేవిధంగా ప్రముఖులతో సెమినార్లు ఏర్పాటు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సి.ఎన్.సి అధినేత రాము మాట్లాడుతూ 2005 లో వై ఎస్ ఆర్ చేతులమీదుగా ప్రారంభమైన సంస్థ దినదిన ప్రవర్ధమానంగా సందర్శకులను ఆకర్షిస్తూ వస్తుందని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా ఆరు లక్షల మందికి పైగా కేబుల్ టీవీ, ఇంటర్నెట్ ఆపరేటర్లు కలిగివున్న అతిపెద్ద ఇండస్ట్రీ అనీ, ఈ రంగం ద్వారా ఒక్క తెలంగాణలోనే 45000 మంది ఉపాధి అవకాశాలు పొందుతుండగా... ఈ ఇండస్ట్రీ మీద మన రాష్ట్రంలో దాదాపు ఒక లక్ష మంది వరకు ఆధారపడి ఉన్నారని అన్నారు. గ్రామీణ ప్రాంతవాసులకు సైతం ఆధునిక సాంకేతికతతో పాటు అప్ టు డేట్ సమాచారాన్ని అందిస్తున్నది కేబుల్ టీవీ, ఇంటర్నెట్ ఆపరేటర్లు మాత్రమే అని, అలాంటి కేబుల్ టీవీ, ఇంటర్నెట్ ఆపరేటర్లకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నూతన వస్తువుల పట్ల అవగాహన పెంచుకోవడానికి సి.ఎన్.సి. కేబుల్ ఎక్స్పో ఎంతగానో ఉపయోగపడుతోందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఎక్స్ పోను ప్రారంభించగా, గురువారం రాష్ట్ర ఐటీ శాఖ మాత్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు సందర్శించారు. ఈ సందర్భంగా కూలపాటి కృష్ణమోహన్ సిఎంసి అధినేత రాము వాళ్ళ మూమెంటోతో సత్కరించారు. కార్యక్రమంలో కేబుల్ ఆపరేటర్ల సంఘం నాయకులు భాస్కర్ రావు, జి టి పి ఎల్ వైస్ ప్రెసిడెంట్ మనోజ్ దూబే, పలువురు ఆపరేటర్లు, తదితరులు పాల్గొన్నారు

# హైదరాబాద్ సిటీ బయట మరో జూపార్క్

- మొదటి పేజి తరువాయి

పీపీపీ(పబ్లిక్, ప్రైవేటు పార్ట్ నర్ షిప్) పద్ధతిలో టూరిజం ప్రాజెక్టులను అభివృద్ధి చేద్దామన్నారు. ఇందుకోసం ఇతర రాష్ట్రాల్లోలని బెస్ట్ పాలసీలను అభివృద్ధి చేయాలని అన్నారు. ఎకో, టెంపుల్ టూరిజం అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. వీటితోపాటు హెల్త్ టూరిజాన్ని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తున్నదని చెప్పారు. అవకాశం ఉన్న ప్రతి చోటా విహంగ వీక్షణానికి వీలుగా హెలీ టూరిజం అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.


# హైడ్రా మరింత బలోపేతానికి ప్రభుత్వం ఫోకస్..

- మొదటి పేజి తరువాయి

చెరువులు, నాలాలపై అక్రమ నిర్మాణాలను గుర్తించి నోటీసులు ఇస్తున్నారు రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు.. రాబోయే రోజుల్లో అన్ని డిపార్టుమెంట్లను ఒకే గొడుగు కింద తీసుకొచ్చే యోచన రాష్ట్ర ప్రభుత్వం చేస్తోంది. ప్రస్తుతం నోటీసులు ఇవ్వకుండా కూల్చివేస్తు హైడ్రా..మున్ముందు హైడ్రా పేరుతో నోటీసులు ఇవ్వాలని నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది. అన్ని శాఖలకు సంబంధించిన అధికారులను హైడ్రా పరిధిలోని తీసుకొచ్చి సరిపడా మ్యాన్ పవర్ వచ్చాక హైడ్రా పేరుతో నోటీసులు ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ కొత్త %+హ% తీసుకొచ్చేందుకు కసరత్తు చేస్తోంది. లీగల్ గా ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం.

# ఎక్కడికైనా ఇలా వెళితే ... అక్కడ మీరే స్పెషల్ అట్రాక్షన్

**హైదరాబాద్ పెన్ పవర్:**వినాయకచవితి ఉత్సవాలు దగ్గరపడుతున్నాయి. దాదాపు ప్రతి వీధిలో వినాయక మండపాలు స్థాపిస్తారు. అయితే అక్కడ అందరు ఎవరికి వారే ప్రత్యేకంగా కనపడాలని ప్రయత్నిస్తుంటారు. దీకికోసం మేకప్ వేసుకొని చాలా అందంగా కనపడుతుంటారు. బొజ్జ గణపయ్య వస్తూవస్తూనే బోలెడన్ని వేడుకల్ని వెంటపెట్టుకొచ్చాడు. ఒకటా రెండా తొమ్మిది రోజుల సంబరాలు, ఊరంతా ఒకచోట చేరి సందడి చేస్తారు. మరి ఇలాంటి సమయంలో రొటీన్‌గా రెడీ అయితే ఏం బాగుంటుంది. అందుకే సహజ అందానికి కాస్త మేకప్ హంగులు అద్దండి. మరీ ముఖ్యంగా కళ్ల మీద దృష్టి పెట్టండి. ట్రెడిషనల్ లుక్‌కి మ్యాచ్ అయ్యేలా కళ్లకు రంగులద్దితే వేడుకల్లో స్పెషల్ ఎట్రాక్షన్ మీరే అవుతారు.



కళ్లు చిన్నదైనా, పెద్దవైనా స్పెషల్ లుక్ రావాలంటే కాటుక పెట్టుకోవాల్సిందే. అందుకోసం నాణ్యమైన ఐ%-%లైనర్‌ని ఎంచుకోవాలి. దీన్ని వాడేముందు కళ్ల చుట్టూ టిష్యూతో ఓసారి తుడవాలి. ఆపై ఐ-లైనర్ అపుల్ లైన్ గీసు కోవాలి. కనురెప్పలకు దగ్గరగా గీయడం వల్ల సహజంగా కనిపించొచ్చు. వయసు. రంగుని బట్టి నలుపు, బ్రౌన్, గ్రే రంగులో ఉండే ఐ-లైనర్ లను ఎంచుకోవచ్చు.

కళ్లకు మస్కారా వేసుకునేటప్పుడు కనురె ప్పల మీద జాగ్రత్తగా వేయాలి. అది అరక ముందే ఐలాషెన్ తో వంపు తిప్పాలి . పూర్తిగా ఆరిన తరువాత అలా చేస్తే కనురెప్పలకు ఉన్న వెంట్రుకలు రాలిపోతాయి. అలంకరణ అంతా అయ్యాకే ఐషాడో వాదాలి. ఇలా చేయడం వల్ల కళ్లు తాజాగా కనిపిస్తాయి. కళ్లు మంచిగా కనిపించాలం టే లేత రంగుల్లో ఉండే ఐషాడోని ఎంచుకో వాలి. కొన్నిసార్లు ముదురు రంగులు కూడా బాగుంటాయి. కళ్లను మరింత హైలైట్ చేస్తాయి.కళ్ల మేకప్ చెదరకుండా....కొన్నిసార్లు చెమట తడిగాలి వంటివాటి వల్ల కళ మేకప్ పోతుంటుంది. అలా కాకుండా. ఉండాలంటే మొదటగా కళ్ల చుట్టూ మాయిశ్చరైజర్ రాసుకొని బాగా మర్దనా చేసుకోవాలి. చేతి వేలితో ఫేస్ క్రీమ్‌ని రాసుకొని దానిపై చర్మంలో కలిసిపోయేట్టుగా పౌడర్ రాసుకోవాలి తరువాత స్పాంజ్ తో ఐషాడో వేసుకోవాలి. దానిపై ట్రాన్స్ లు సెంట్ పౌడర్‌ని పలుచగా రాసుకోవడం వల్ల ఐ-షాడో చాలా సేపటివరకు తాజాగా ఉంటుంది. పెన్సిల్‌తో వేసుకున్న దాని కన్నా లిక్విడ్ వాటర్ ప్రూఫ్ లైనర్ తో వేసుకున్న ఐ-లైన్ మేకప్ ఎక్కువ గంటల గంటలు ఉంటుంది. అందువల్ల దానితోఐ-లైన్ వేసుకోవాలి.

కనురెప్పల వెంట్రుకలను వంపు తిప్పడం వల్ల మస్కారా చాలాసేపు చెదరకుండా ఉంటుంది. కళ్లరు ప్రైమర్ వేసాక కాస్త జిడ్డుగా అనిపిస్తుంది. టేమ్యాటీ పౌడర్ అద్దాలి. ఇలా చేయడం వల్ల మేకప్ తాజాగా కనిపిస్తుంది. వాటర్ ప్రూఫ్ ఐ%-%లైనర్ షాడో, మస్కారా, అండర్ ఐ-కన్నీ లర్లు వాడటం వల్ల ఐ-మేకప్ తొందరగా చెరిగిపోదు.

### ఇలా తొలగించుకోండి

చాలామంది ఐ-మేకప్ ని తొలగించుకోవడానికి రిమూవింగ్ క్రీమ్స్ వాడుతుంటారు. కానీ వాటి కలిగిస్తాయి. అందుకే. సహజ పద్ధతిలో మేకప్ తొలగించుకోవడానికి ప్రయత్నించాలి. అదెలా అంటారా? పావు కప్పు పెరుగులో రెండు చుక్కల అలివ్ నూనెను కలపాలి. ఆ మిశ్రమంలో దూది ముంచి మేకప్ తుడిచేయొచ్చు.

# హైకోర్టులో కేఏ పాల్ పిటిషన్

**పార్టీ ఫిరాయించిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ కేఏ పాల్ పిటిషన్**

**పార్టీ మారడం రాజ్యాంగ విరుద్ధమన్న పాల్**

**విచారణను సోమవారానికి వాయిదా వేసిన కోర్టు**



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రజాశాంతి పార్టీ అధినేత కేఏ పాల్ మరోసారి తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ లో ఆయన కోరారు. ఒక పార్టీ నుంచి గెలిచి... అధికారం కోసం పార్టీ మారడం రాజ్యాంగ విరుద్ధమని చెప్పారు. ఖైరతాబాద్ నుంచి బీఆర్ఎస్ తరఫున దానం నాగేందర్ ఎమ్మెల్యేగా గెలుపొందారని... ఆరు నెలలు తిరగక ముందే ఇంకొక (కాంగ్రెస్ పార్టీ) తరపున ఎంపీగా పోటీ చేశారని అన్నారు. రాజీనామాలు చేయకుండా పార్టీ మారిన ఫిరాయింపుదారులు అధికారాలు అనుభవిస్తున్నారని చెప్పారు. ఇది ముమ్మాటికీ రాజ్యాంగాన్ని, చట్టాలను ఉల్లంఘించడమే అవుతుందని అన్నారు. ఈ పిటిషన్ పై వాదనలు విన్న హైకోర్టు... అఫిడవిట్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేసింది. పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ పార్టీ కూడా ఆగ్రహంగా ఉన్న సంగతి తెలిసిందే. పార్టీని మారిన వారిపై చర్యలు తీసుకోవాలని అసెంబ్లీ స్పీకర్, శాసనమండలి ఛైర్మన్ లను బీఆర్ఎస్ కోరింది.

## మేం భద్రంగా ఉన్నాం..అని మహిళలు ఫీలయ్యే రోజులు రావాలి:రాబర్ట్ వాద్రా




**హైదరాబాద్ పెన్ పవర్:**కాంగ్రెస్ పార్టీ నేత ప్రియాంక గాంధీ భరత్ రాబర్ట్ వాద్రా కీలక వ్యాఖ్యలు చేశారు. అతని భార్య( ప్రియాంకగాంధీ వాద్రా), తన కూతురుతో సహా దేశ మహిళలందరూ మేం..భద్రంగా ఉన్నా అని ఫీలయ్యే రోజులు రావాలని కోరుకుంటున్నానని రాబర్డ్ వాద్రా అన్నారు. శుక్రవారం (ఆగస్టు 30) హైదరాబాద్ లోని జూబ్లీ హిల్స్ పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న రాబర్ట్ వాద్రా.. ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో తాను పవర్ ఆఫ్ సెంటర్ కావడం భవిష్యత్తు నిర్ణయిస్తుందని అన్నారు వాద్రా..వయనాడ్ నుంచి ప్రియాంక గాంధీ పోటీ చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది.. ఆమెకు ఆల్ దిబెస్ట్ చెప్పారు రాబర్ట్ వాద్రా. దేశంలో మహిళల భద్రత ప్రధాన సమస్యగా ఉంది.. తన భార్యాబిడ్డలతో సహా దేశంలోని మహిళలందరూ భద్రతగా ఉన్నాం అని ఫీలయ్యే రోజులు రావాలి.. మహిళలు భద్రంగా ఉండాలంటే వారితో ఎలా ప్రవర్తించాలో ఇంట్లో నేర్పించాలన్నారు. దేశంలోని సమస్యలను తాను, రాహుల్ గాంధీ ఒకే కోణంలో చూస్తామని రాబర్ట్ వాద్రా అన్నారు. దేశ ప్రజలు మార్పు కోరుకుంటున్నారు.. అది మరో ఐదేళ్ల తర్వాత మార్పు ను చూస్తారు అన్న రాబర్ట్ వాద్రా.. తాను కేవలం ఆధ్యాత్మిక భావనతోనే హైదరాబాద్ కు వచ్చినట్లు తెలిపారు.

## శంషాబాద్ ఎయిర్ పోర్టులో అతిపెద్ద విమానం దిగింది..




**హైదరాబాద్ పెన్ పవర్:**శంషాబాద్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో శుక్రవారం( ఆగస్టు 30) తెల్లవారు జామున అరుదైన విమానం దింగింది. వేల్‌ఆఫ్ ది స్కై గా ప్రసిద్ధిచెందిన ది ఎయిర్ బస్ బెలూగాకు శంషాబాద్ ఎయిర్ పోర్టు స్వాగతం పలికింది. Airbus A300-608ST Beluga అని పిలువబడే ఈ భారీ విమానం చాలా ప్రత్యేకమైనది.. అతిపెద్ద కార్గో విమానం.. మస్కట్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి వచ్చింది. ఇంధనం నింపడం కోసం, సిబ్బంది విశ్రాంతి కోసం శంషాబాద్ ఎయిర్ పోర్టులో దిగిన ఈవిమానం అందరి దృష్టిని ఆకర్షించింది. మధ్యాహ్నం 3గంటలకు థాయితాండ్కు బయల్దేరింది..

బెలుగా విమానం..శంషాబాద్ ఎయిర్ పోర్టులో దిగడం ఇది మూడోసారి..గతంలో డిసెంబర్ 2022, ఆగస్టు 2023లో రాజీవ్ గాంధీ ఇంటర్నేషన్ ఎయిర్ పోర్టులో దిగింది. అరుదైన అతిపెద్ద బెలూగా ఈ సందర్శన గ్లోబల్ ఏవియేషన్ నెట్‌వర్క్‌లో RGIA వ్యూహాత్మక ప్రాముఖ్యతను ప్రదర్శిస్తూ శుక్రవారం మరోసారి చూపరులను అకట్టుకుంది.

# హైడ్రా ఇన్ యాక్షన్.. హైదరాబాద్‌లో కొనసాగుతోన్న కూల్చివేతల పరంపర




**హైదరాబాద్ పెన్ పవర్:**జీహెచ్ఎంసీ పరిధిలోని అక్రమ కట్టడాలపై హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) ఉక్కుపాదం మోపుతోంది. ఎఫ్టీఎల్, బఫర్ జోన్, నాలాలు, కుంటలను ఆక్రమించి నిర్మించిన అక్రమ కట్టడాలను ఎక్కడికక్కడ నేల మట్టం చేస్తోంది. ఇందులో భాగంగానే ఇవాళ (శనివారం) రామ్ నగర్‌లోని మణెమ్మ బస్తీలోని అక్రమ కట్టడాలపై హైడ్రా ఫోకస్ పెట్టింది. మణెమ్మ కాలనీలో నాళాను ఆక్రమించి నిర్మించిన కట్టడాల్లో హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. ఇవాళ ఉదయం నుండి కూల్చివేతలు మొదలుపెట్టిన అధికారులు.. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

నాళాపై నిర్మించిన అక్రమ కట్టడాలను జేసీబీలతో నేలమట్టం చేస్తున్నారు. అయితే, రామ్ నగర్‌లోని అక్రమ కట్టడాలను హైడ్రా కమిషనర్ రంగనాథ్ క్షేత్ర స్థాయిలో పర్యటించిన 24 గంటల్లోనే ఈ కూల్చివేతలు షూరు కావడం గమనార్హం. ఇదిలా ఉంటే, హైడ్రా కూల్చివేతలపై స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో అధికారులు పర్మిషన్ ఇవ్వడంతోనే ఇళ్లు కట్టుకున్నామని.. ఇప్పుడు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఇళ్లు కూల్చివేదయం ఏంటని హైడ్రా అధికారులు, సిబ్బందితో వాగ్వాదానికి దిగుతున్నారు. దీంతో రామ్ నగర్‌లో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోవ లక్ష్మికి తీవ్ర అస్వస్థత

**మూడు రోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతున్న కోవ లక్ష్మి**

**నిన్న భారీగా పెరిగిపోయిన బీపీ, షుగర్ లెవల్స్**

**మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తరలింపు**



**హైదరాబాద్ పెన్ పవర్:**బీఆర్ఎస్ ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. గత మూడు రోజులుగా ఆమె తీవ్ర జ్వరంతో బాధపడుతున్నారు. అయినప్పటికీ ఇంటి వద్దే ఉంటూ ఆమె చికిత్స పొందుతున్నారు. నిన్న ఒక్కసారిగా ఆమెకు బీపీ, షుగర్ లెవల్స్ పెరిగిపోయాయి. దీంతో, హుటాహుటిన జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి ఆమెను తరలించారు. అక్కడ ఆమెకు చికిత్స అందించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తీసుకెళ్లాలని సూచించారు. అక్కడి డాక్టర్ల సూచన మేరకు కోవ లక్ష్మిని హైదరాబాద్ కు తీసుకొచ్చారు. నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఆమెకు చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఆసుపత్రి వద్దకు వస్తున్నారు. ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి ఆసుపత్రి సిబ్బందిని అడిగి తెలుసుకుంటున్నారు.

# ఛత్రపతి శివాజీ విగ్రహం కూలిన ఘటనపై స్పందించిన ప్రధాని మోదీ

ఘటనపై శిరస్సు వంచి క్షమాపణలు చెప్పిన ప్రధాని మోదీ

శివాజీ కేవలం మహారాజు మాత్రమే కాదని, గౌరవనీయ వ్యక్తి అన్న ప్రధాని

గౌరవనీయ వ్యక్తులు, దైవం కంటే మనకు గొప్పది ఏదీ లేదని వ్యాఖ్య



**హైదరాబాద్ పెన్ పవర్:**మహారాష్ట్రలోని సింధుదుర్గ్ జిల్లాలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం కూలిన ఘటనపై ప్రధాని నరేంద్రమోదీ క్షమాపణలు కోరారు. ఈ ఘటనపై తాను శిరస్సు వంచి క్షమాపణ చెబుతున్నానన్నారు. శివాజీ కేవలం మహారాజు మాత్రమే కాదని, ఆయన గౌరవనీయమైన వ్యక్తి అన్నారు.మహారాష్ట్రలోని పాల్ఘర్‌లో వధ్వన్ ఓడరేవు,ఇతర ప్రాజెక్టులను ప్రారంభించిన అనంతరం ప్రధాని మాట్లాడారు. ఛత్రపతి శివాజీని తమ పూజ్య దైవంగా ఆరాధించే వారందరి మనోభావాలు ఈ విగ్రహం కూలిపోవడం వల్ల దెబ్బతిని ఉంటాయి... అందుకే నేను క్షమాపణలు చెబుతున్నానని పేర్కొన్నారు. "మన సంస్కృతి భిన్నమైనది. మనకు గౌరవనీయ వ్యక్తులు, దైవం కంటే గొప్పది ఏదీ లేదు" అని స్పష్టం చేశారు.గత ఏడాది నేవీ డే (డిసెంబర్ 4) నాడు సింధుదుర్గ్ జిల్లా మల్వాన్ తహసీల్‌లోని రాజ్‌కోట్ కోటలో ప్రధాని మోదీ 35 అడుగుల శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. మహారాష్ట్రలో భారీ వర్షాల కారణంగా ఈ విగ్రహం నాలుగు రోజుల క్రితం కుప్పకూలింది. అదే స్థలంలో ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని పునర్నిర్మిస్తామని మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ తెలిపారు.

# ఉదయం నిద్ర లేవగానే మీ నోటిలో తడి లేదా.. అయితే మీకు షుగర్ ఉన్నట్లే..!




**హైదరాబాద్ పెన్ పవర్:**మధుమేహాన్ని సైలెంట్ కిల్లర్ అంటారు. శరీరంలో బ్లడ్ షుగర్ పరిమాణం పెరిగి ... ఇన్సులిన్ లోపిస్తే మధుమేహం వ్యాధి వస్తుంది. మధుమేహం చాలా ప్రమాదకరమైనది. మధుమేహం వచ్చిందంటే శరీరంలోని అన్ని భాగాలపై దాని ప్రభావం చూపుతుంది. గతంలో మధుమేహం వ్యాధి వయస్సు ముదిరిన తరువాత వచ్చేది. కాని ఇప్పుడు వయస్సుతో సంబంధం లేదు... ఆరేళ్ల పిల్లలు కూడా మధుమేహ బాధితులుగా మారుతున్నారు. పిల్లలు మరియు యువత టైప్ 1 డయాబెటిస్‌తో బాధపడుతుంటే ... 40 ఏళ్లు పైబడిన వారు టైప్ 2 డయాబెటిస్‌కు గురవుతున్నారు. రక్తంలో చక్కెర స్థాయి ఎక్కువగా ఉన్నప్పుడు ఉదయం లేవగానే ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయో తెలుసుకుందాం.

శరీరం రక్షణ యంత్రాంగం, రోగనిరోధక వ్యవస్థ, ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేసే ప్యాంక్రియాటిక్ బీటా కణాలను లక్ష్యంగా చేసుకుని చంపుతుంది. దీని ఫలితంగా టైప్ 1 మధుమేహం వస్తుంది. టైప్ 2 జన్యువులు ... జీవనశైలి ఎంపికలతో సహా అనేక వేరియబుల్స్ ద్వారా మధుమేహం వస్తుంది. రక్తంలో గ్లూకోజ్ శాతం పెరిగితే... నోరు తడి ఆరిపోవడం.. చాలా దాహంగా అనిపించినా... రక్తంలో చక్కెర పెరుగుదలకు సంకేతమని వైద్య నిపుణులు అంటున్నారు. షుగర్ లెవెల్ ఎక్కువగా ఉండటం వల్ల డయాబెటిక్ పేషెంట్ గొంతు ఉదయం పూట ఎండిపోతుంది. రక్తంలో గ్లూకోజ్ శాతం ఉండాల్సిన దానికంటే ఎక్కువగా ఉంటే... ఒక్కొక్కసారి నిద్రలేవడంతోనే కళ్లు సరిగా కనపడవు. దృష్టి మసక.. మసకగా ఉంటుంది. మధుమేహం కళ్లను తొందరగా ప్రభావితం చేస్తుంది. . అలసటగా అనిపించడం.... – పొద్దున్నే నిద్రలేవడం తోనే బలహీనంగా అనిపిస్తే... ఒకసారి మీ బ్లడ్ షుగర్ చెక్ చేసుకోండి. శరీరంలో చక్కెర స్థాయిలు పెరగడం వల్ల అలసట... ఒత్తిడి పెరుగుతుంది. చాలామందికి చేతులు వణుకుతాయి. రక్తంలో గ్లూకోజ్ లెవల్స్ 4 %ఎంఆశీత్రీ% తక్కువగా ఉన్నప్పుడు చేతుల్లో చెమట.. వణుకు వంటి లక్షణాలు కనపడుతాయి. ఇలాంటి లక్షణాలు మీరు నిద్ర లేవడంతోను గుర్తిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించండి.

# ఓల్డ్ సిటీ ఎంఐఎం జాగీరు కాదు.. బండి సంజయ్



**హైదరాబాద్ పెన్ పవర్:**కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎంఐఎం ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. సభ్యత్వ నమోదుకు పిలుపునిచ్చిన అయన ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. మోదీ ప్రభుత్వంలో రైతులకు న్యాయం జరిగిందని, ఆదివాసీ మహిళ ముర్మును రాష్ట్రపతిని చేశామని అన్నారు. పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు ఎంతో కృషి చేశారని అన్నారు. ఓల్డ్ సిటీ ఎంఐఎం జాగీరు కాదని అన్నారు బండి సంజయ్. కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపునిస్తామని అన్నారు. అందరు బీజేపీ సభ్యత్వం తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతున్నామని, ప్రతి బూత్ తిరిగి నా విజయం కోసం కృషి చేసింది కార్యకర్తలే అని అన్నారు.రెట్టించిన ఉత్సాహంతో సభ్యత్వ నమోదు చేయించాలని పిలుపునిచ్చారు. ఈ దేశాన్ని ముక్కలు చేసింది కాంగ్రెస్ పార్టీనేనని అన్నారు. 370 ఆర్టికల్ రద్దు చేసిన గొప్ప వ్యక్తి మోదీ అని, పంటలకు గిట్టుబాటు ధర కల్పించిన ప్రభుత్వం బీజేపీ అని అన్నారు.

# సిటీలోకి లారీ ఎలా వచ్చింది: ఆరేళ్ల చిన్నారిపై నుంచి వెళ్లిన లారీ.. విలవిలలాడుతూ కన్నుమూత



**హైదరాబాద్ పెన్ పవర్:**ఆరేళ్ల చిన్నారి.. ఎంత సున్నితంగా ఉంటుంది.. దెబ్బ తగిలితేనే మన భరించలేం.. చూస్తూ ఉండలేం.. అలాంటి చిన్నారి పైనుంచి లారీ వెళ్లింది.. హైదరాబాద్ సిటీ నడిబొడ్డున హబ్సిగూడ రోడ్డుపై జరిగిన ఈ ఘటన అందరికీ కన్నీళ్లు తెప్పించింది. స్కూల్ కు.. తల్లితో కలిసి స్కూటీపై వెళు తుండగా.. లారీ ఢీకొట్టింది.. ఈ ప్రమాదంలో చిన్నారి రోడ్డుపై పడగా.. ఆ ఆరేళ్ల చిన్నారి మీదుగా లారీ వెళ్లింది.. ఇంత విషాధ ఘటన చూసినోళ్లు అందరూ.. అసలు పట్టపగలు సిటీలోకి లారీ ఎలా వచ్చింది.. ఎంట్రీ ఎలా జరిగింది అంటూ నిలదీస్తున్నారు జనం.

ఘటన పూర్తి వివరాల్లోకి వెళితే.. హబ్సిగూడలో గురువారం ఇద్దరు పిల్లలతో కలిసి ఓ మహిళ స్కూటీపై వెళ్తోంది. ఈ క్రమంలో వెనక నుండి వచ్చిన లారీ స్కూటిని ఢీకొట్టడంతో ఇద్దరు పిల్లలతో సహ తల్లి రోడ్డుపై పడిపోయారు. ఇది గమనించని లారీ డ్రైవర్ అలాగే ముందుకు వెళ్లాడు. దీంతో ఓ చిన్నారిపై నుండి లారీ దూసుకెళ్లడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు వెంటనే బాలికను ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ప్రమాదానిక గల కారణాలపై ఆరా తీశారు. మృతురాలిని జాన్సన్ గ్రామర్ స్కూల్లో ఆరవ తరగతి చదువుతున్న కామేశ్వరిగా గుర్తించారు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. ప్రమాదానికి కారణమైన లారీని సీజ్ చేశారు. అప్పటి వరకు తమతో కలిసి ఉన్న కూతురు జీవచ్ఛవంలా మారడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ యాక్సిడెంట్ కు సంబంధించిన వీడియో వైరల్‌గా మారడంతో.. అసలు నో ఎంట్రీ టైమ్‌లో సిటీలోకి లారీలు ఎలా వస్తున్నాయని..? ట్రాఫిక్ పోలీసులు ఏం చేస్తున్నారని..? పాప మృతికి అధికారుల నిర్లక్ష్యమే కారణమని మృతరాలి పేరెంట్స్ తో పాటు స్థానికులు విమర్శిస్తున్నారు.

# న్యాయ వ్యవస్థపై అత్యంత గౌరవం ఉంది : సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ పెన్ పవర్:**భారత న్యాయ వ్యవస్థపై అత్యంత గౌరవం, విశ్వాసం, నమ్మకం ఉన్నాయన్నారు సీఎం రేవంత్ రెడ్డి. అదే విధంగా న్యాయ ప్రక్రియపైనా గట్టి నమ్మకం ఉందని స్పష్టం చేశారాయన. కవిత బెయిల్ విషయంలో.. సుప్రీంకోర్టు తీర్పును ప్రశ్నించినట్లు పత్రికల్లో వచ్చిన కథనాలపై స్పందించారు సీఎం రేవంత్ రెడ్డి. ఈ మేరకు ఎక్స్ లో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారాయన.ఎమ్మెల్సీ కవితకు సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేసిన క్రమంలో సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలపై గందరగోళం నెలకొన్న నేపథ్యంలో ఎక్స్ ద్వారా స్పందించారు సీఎం రేవంత్. న్యాయ వ్యవస్థపై తనకు గట్టి నమ్మకం ఉందని, పత్రికల్లో తన వ్యాఖ్యలను వక్రీకరించారని, దీని పట్ల బేషరతుగా విచారం వ్యక్తం చేస్తున్నానని అన్నారు.న్యాయవ్యవస్థ, దాని స్వతంత్రత పట్ల తనకు అత్యున్నత గౌరవం ఉందని అన్నారు. భారత రాజ్యాంగ నీతిపై దృఢంగా విశ్వసం ఉన్న వ్యక్తిగా, న్యాయవ్యవస్థ పట్ల తనకున్న గౌరవం ఎప్పటికీ కొనసాగుతుందని అన్నారు.

# గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజి వద్ద విద్యార్థి సంఘాల ఆందోళన

విద్యార్థినుల వాష్ రూమ్ లో సీక్రెట్ కెమెరా

తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్న విద్యార్థి సంఘాలు

న్యాయం చేయాలంటూ గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజి వద్ద విద్యార్థినుల నినాదాలు



ఉమ్మడి కృష్ణా జిల్లా గుడ్లవల్లేరులోని ఓ ఇంజనీరింగ్ కాలేజీలో అమ్మాయిల హాస్టల్ వాష్ రూమ్ లో సీక్రెట్ కెమెరా బయటపడడం తీవ్ర కలకలం రేపుతోంది. ఈ హిడెన్ కెమెరా ద్వారా చిత్రీకరించిన ఇంజనీ రింగ్ విద్యార్థినుల వీడియోలు బహిర్గతం అయ్యుంటాయని సర్వత్రా ఆందోళనలు వ్యక్తమవు తున్నాయి. నిందితులను కఠినంగా శిక్షించాలంటూ డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో, గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజి వద్ద విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థినులు ఆందోళనకు దిగారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి... న్యాయం జరగాలి... అంటూ విద్యార్థినులు నినాదాలు చేశారు. వర్షం పడుతున్నప్పటికీ వారు ఆందోళన కొనసాగించారు. ఓ దశలో విద్యార్థి సంఘాల నేతలు హాస్టల్ లోకి వెళ్లేందుకు ప్రయత్నించగా, పోలీసులు వారిని అడ్డుకున్నారు. దాంతో ఇరువర్గాల మధ్య వాగ్యుద్ధం జరగ్గా, కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది.

# హైదరాబాద్‌లో స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

24 కేరెట్ల బంగారం 10 గ్రాముల ధరపై రూ. 100 తగ్గుదల

22 కేరెట్ల బంగారంపై రూ. 100 తగ్గిన వైనం

రూ. 93 వేల వద్ద స్థిరంగా కేజీ వెండి ధర



**హైదరాబాద్ పెన్ పవర్:**బంగారం ధరలు నేడు హైదరాబాద్‌లో స్వల్పంగా తగ్గాయి. 22 కేరెట్ల బంగారం ధర 10 గ్రాములపై రూ. 100 తగ్గి రూ. 67,050గా నమోదు కాగా, 24 కేరెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ. 10 తగ్గి రూ. 73,150గా ఉంది. వెండి కేజీ ధర రూ. 93 వేల వద్ద స్థిరంగా ఉంది.అంతర్జాతీయ మార్కెట్లో ఒడిదొడుకుల కారణంగా గత కొన్ని వారాలుగా బంగారం ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. ఫలితంగా 24 కేరెట్ల బంగారం ధర రూ. 70 వేలు, 22 కేరెట్ల పుత్తడి ధర రూ. 66 వేలకు అటూఇటుగా కదలాడుతోంది. ఇక్కడ పేర్కొన్న ధరలు నిన్నటి మార్కెట్ క్లోజింగ్ ధరలు మాత్రమే. బంగారం కొనుగోలు సమయంలో వీటిలో కొంత హెచ్చుతగ్గులు ఉండే అవకాశం ఉంది.

# దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



**హైదరాబాద్ పెన్ పవర్:**మున్సిపల్ కార్మికులపై దాడిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శు క్రవారం మున్సిపల్ ఆఫీసు ముందు సీఐటీయూ, ఐఎఫ్ టీయూ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ నాయకులు బి.మల్లేశ్, శంకర్‌గౌడ్ మాట్లాడారు. ఈనెల 28వ తేదీన ఉదయం పట్టణంలోని గంజ్‌రోడ్ లో శానిటేషన్ కార్మికులు ఎల్లయ్య, సంతోష్ పారిశుద్ధ్య పనులు చేస్తుండగా వారిపై అదేకాలనీకి చెందిన లక్ష్మణ్, ఆయన భర్య స్వరూప, కుమారుడు కన్ను కర్రలతో దాడి చేశారన్నారు. కార్మికుడు ఎల్లయ్య చేతిలోని కొడవలిని బలవంతంగా లాక్కోవడంతో అతడి చేతికి గాయాలయ్యాయని తెలిపారు. దాడిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ ఆఫీసు నుంచి బోధన్ పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీగా వెల్లి సీఐ వీరయ్యకు వినతిపత్రం అందించారు. మున్సిపల్ జవాన్లు గోపి, గాబ్రియల్, ఎం. గంగారాం, బి.రాజు, కార్మికులు గంగామణి, సాయమ్మ, పోశెట్టి, జి.సాయిలు పాల్గొన్నారు.

# రేపో.. ఎల్లుండో టెలిగ్రామ్ యాప్ బ్యాన్..? : నిషేధానికి కారణాలు ఇవే..!

**హైదరాబాద్ పెన్ పవర్:**టెలిగ్రామ్ యాప్ ఇండియాలో బ్యాన్ కాబోతున్నది. ఈ దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. ఇప్పటికే ఇండియా సైబర్ క్రైం కో ఆర్డినేషన్ సెంటర్ విచారణ చేస్తుంది. టెలిగ్రాం సీఈవో పావెల్ ను ఫ్రాన్స్ ప్రభుత్వం అరెస్ట్ చేయటంతో ఈ ఇష్యూపై.. ప్రపంచం మొత్తం దృష్టి పెట్టింది. టెలిగ్రామ్ యాప్ ను బ్యాన్ చేయాలనే ఆలోచన చాలా దేశాలు చేస్తున్నాయి. అందులో భారత్ ఒకటి. అసలు టెలిగ్రాం యాప్ బ్యాన్ చేయటానికి కారణాలు ఏంటీ.. ఎందుకు బ్యాన్ చేయాలి అని అనుకుంటున్నారో వివరంగా తెలుసుకుందాం..




**అశ్లీలతకు అడ్డా.. హనీట్రాప్ కు మోనార్క్ :**

టెలిగ్రామ్ యాప్ లో ఎక్కువ అశ్లీలత వీడియోలు.. చైల్డ్ పోర్న్ కంటెంట్ ఉందని నిర్ధారించింది ఇండియా సైబర్ క్రైం కో ఆర్డినేషన్ సెంటర్ నిర్ధారించింది. అదే విధంగా మహిళల అక్రమ రవాణాకు.. హనీట్రాప్ కు అడ్డాగా మాఫియా ఉపయోగించుకుంటుంది. ఇలాంటి కంటెంట్ ను తొలగించటంలో టెలిగ్రామ్ యాప్ విఫలమైంది. ఆయా దేశాలు, భారతదేశ చట్టాలకు విరుద్ధంగా ఉన్న కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఇదే విషయంపై ఫ్రాన్స్ దేశం.. టెలిగ్రామ్ సీఈవో పావెల్ ను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తుంది. భారత్ సైతం ఇప్పుడు టెలిగ్రామ్ యాప్ బ్యాన్ చేయాలనే ఆలోచనకు వచ్చింది.

**పరీక్ష పేపర్ల లీక్ :**

మన దేశంలో ఇటీవల పరీక్ష పేపర్ల లీక్ అంతా మొదట టెలిగ్రామ్ నుంచే బయటపడింది. మే 5వ తేదీ జరిగిన నీట్ ఎగ్జామ్ పేపర్ సైతం ఈ యాప్ నుంచే అందరికీ షేర్ అయ్యింది. అదే విధంగా జార ండ్, రాజస్తాన్, బీహార్, హర్యానా రాష్ట్రాల్లో జరిగిన పేపర్ లీక్ వ్యవహారంలో టెలిగ్రామ్ యాప్ కీలకంగా మారిందని విచారణలో నిగ్గుతేలింది.

**సినిమా, ఇతర పైరేటెడ్ కంటెంట్ :**

సినిమా ఏదైనా సరే పైరేటెడ్ లింక్స్, వీడియోలు నిమిషాల్లో టెలిగ్రామ్ లో ప్రత్యక్షం అవుతున్నాయి. అదే విధంగా ఈ బుక్స్, పేరడీ సినిమా కంటెంట్.. ప్రభుత్వాలు బ్యాన్ చేసిన వెబ్ లింక్స్ అన్నీ సర్క్యులేట్ అవుతున్నాయి. సంగీతం, సాఫ్ట్ వేర్ కు సంబంధించి కంటెంట్ విస్తృతంగా వ్యాప్తి చెందుతుంది.

**సెన్సార్ లేకుండా విద్వేష ప్రసంగాలు :**

టెలిగ్రామ్ లో వచ్చే వీడియోల్లో సెన్సార్ అనేది లేదు. నియంత్రణ అస్సలు లేదు. సామాజిక కోణంలో ఈ యాప్ నిర్వహణ ఫెయిల్ అయినట్లు చెబుతోంది విచారణ సంస్థ. విద్వేష ప్రసంగాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, అల్లర్లు, విధ్వంసాల వీడియోలు యథావిధిగా యాప్ లో వస్తుంది. దీని వల్ల చాలా దేశాల్లో అల్లర్లు పెరగటానికి కారణం అవుతుంది టెలిగ్రామ్ యాప్.

**టెర్రరిస్టులకు అడ్డాగా మారింది :**

టెలిగ్రామ్ యాప్ ద్వారా టెర్రరిస్టులు తమ యాక్షన్ ప్లాన్లు, కార్యక్రమాలు చేస్తున్నారంటూ విచారణ సంస్థలు తేల్చాయి. ప్రపంచ వ్యాప్తంగా చాలా టెర్రరిస్టు గ్రూపులు.. ఈ టెలిగ్రామ్ యాప్ ద్వారా కమ్యునికేషన్ చేసుకుంటున్నారనేది అభియోగాలు ఉన్నాయి.

ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్(ఐ4సీ) విచారణలోనూ ఈ అంశాలు వెలుగులోకి వచ్చాయని.. భారతదేశంలోనూ టెలిగ్రామ్ యాప్ బ్యాన్ చేయాలనే సూచన చేస్తుంది. దీంతో భారత్ లో టెలిగ్రామ్ యాప్ బ్యాన్ చేసే విధంగా ఆలోచన చేస్తుంది ప్రభుత్వం. రేపో.. ఎల్లుండో అధికారికంగా ప్రకటించే అవకాశాలు లేకపోలేదు.

## గీతా నేత ఒక్కటేనని ఎంపీగా ఉన్నప్పుడే చెప్పా..మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్ పెన్ పవర్:**సిద్దిపేట జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎంపీగా ఉన్నప్పుడే గీతా నేత ఒక్కటేనని చెప్పానని, పద్మశాలీల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. హుస్నాబాద్ పద్మశాలి నగర్ లో 45 లక్షలతో పద్మశాలి కమ్యూనిటీ హాల్ రీడింగ్ రూం కు శంకు స్థాపన చేసిన క్రమంలో పొన్నం ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్ లో హుస్నాబాద్ కు మరింత సహకారం ఉంటుందని అన్నారు. కమ్యూనిటీ హాల్, రీడింగ్ రూం నిర్మాణాన్ని త్వరగా చేపట్టి పూర్తి చేయాలని అన్నారు. నేతన్న బంధు కు సంబంధించి 30 కోట్లు నేతన్న బకాయిలు పూర్తయ్యాయని స్పష్టం చేశారు. జీవో నెంబర్ 1 ద్వారా నేతన్న ఉత్పత్తి చేసే ప్రతి వస్త్రాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి పాఠశాలకు తదితర అవసరాలకు వినియోగించుకుంటామని అన్నారు.

హుస్నాబాద్ లో హాండ్లమ్స్ అండ్ టెక్స్ టైల్స్ తదితర అభివృద్ధికి ప్రభుత్వపరంగా చేయాల్సిన అంశాల పై ప్రాజెక్ట్ తయారు చేయాలని అధికారులను కొకరినట్లు తెలిపారు. షెడ్ల నిర్మాణం ,మగ్గాలు చేనేత వర్గానికి సంబంధించి ఆర్థికంగా ఎదగడానికి మీ ప్రపోజల్ ఇస్తే నియోజకవర్గంలో ఉన్న ప్రతి నేతకు ప్రయోజనం జరిగేలా ప్రభుత్వం తో మాట్లాడతానని హామీ ఇచ్చారు.

# రాంనగర్‌లో హైడ్రా కూల్చివేతలు

### 24 గంటల్లోనే.. కల్లు కాంపౌండ్‌నేలమట్టం..

### హైడ్రా పనితీరుపై హర్షం ప్రకటిస్తున్న స్థానికులు



**హైదరాబాద్ పెన్ పవం** సిటీలోని అడిక్‌మెట్ డివిజన్ రాంనగర్‌లో రోడ్ల నాలాలు, ఆక్రమణలపై జీహెచ్‌ఎంసీ, హైడ్రా ఫోకస్ పెట్టింది. రాంనగర్ చౌరస్తాలోని మణెమ్మ కాలనీలో నాలాను ఆక్రమించి నిర్మించిన కట్టడాలను నిన్న హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. దీనిపై నివేదిక సమర్పించాలని జీహెచ్‌ఎంసీ, రెవెన్యూ ఆఫీసర్లను ఆయన ఆదేశించారు. నిర్మాణాలు అక్రమమే అని నిర్ధరించిన అనంతరం హైడ్రో ఆఫీసర్లు ఇవాళ తెల్లవారుజాము నుంచి కూల్చివేతలు చేపట్టారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య హైడ్రా బుల్డోజర్లతో కూల్చివేతలు చేపట్టింది.

**24 గంటల్లోనే.. కల్లు కాంపౌండ్‌నేలమట్టం..**

రాంనగర్‌లోని మణెమ్మ గల్లీలోని సర్వే నెంబర్ 1-9-189 కు చెందిన ప్లేస్‌లో విక్రమ్ యాదవ్‌అనే వ్యక్తి అక్రమంగా కల్లు కాంపౌండ్ కొనసాగుతోందని స్థానికులు రెండు రోజుల క్రితం హైడ్రా కమిషనర్ కు కంప్లైట్ చేశారు. దీంతో హైడ్రా కమీషనర్ రంగనాథ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆఫీసర్ల నివేదకలో అక్రమ కట్టడాలని తేలడంతో ఇవాళ కూల్చివేతలు మొదలుపెట్టారు. నాలాను అక్రమించి కట్టడాలను ఆఫీసర్లు కూల్చేస్తున్నారు. కల్లు కాంపౌండ్‌లో కల్లును పారబోసి పూర్తిగా సామగ్రిని తొలగించి.. కూల్చివేతలు చేపట్టింది. హైడ్రా కమీషనర్ రంగనాథ్ క్షేత్రస్థాయిలో పరిశీలించిన 24 గంటలకే చర్యలు ప్రారంభించింది. హైడ్రా పనితీరుపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బాధితులను అడ్డుకునేందుకు పోలీస్ బలగాలు భారీగా మొహరించాయి